నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 9.11.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 154 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి

శనివారం, సూర్యోదయం: 6-18, సూర్యాస్తమయం: 5-41. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి రాత్రి 10-45 వరకు. నక్షత్రం: శ్రవణం ఉదయం 11-47 వరకు, తదుపరి ధనిష్ఠ. వర్జ్యం: పగలు 3-40 నుంచి సాయంత్రం 5-13 వరకు. రాహుకాలం: ఉదయం 9-09 నుంచి పగలు 10-34 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-19 నుంచి ఉదయం 7-49 వరకు. అమృతకాలం: రాత్రి 12-56 నుంచి రాత్రి 2-29 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

పౌరసత్వంపై పరేషాన్

అమెరికాలో జన్మించినా సిటిజన్‌షిప్ కష్టమే!

మొదటిరోజే నిర్ణయం తీసుకోనున్న ట్రంప్

› 7

అక్రమ అరెస్టులను ఖండిస్తూ కట్టంగూర్ పోలీస్ స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు ; ట్రిపుల్‌ఆర్ కొత్త అలైన్‌మెంట్ వద్దంటూ ముఖ్యమంత్రి రేవంత్ పాదయాత్రలో ప్లకార్డు పట్టుకుని నిరసన తెలుపుతున్న రైతు

మూసీకి అడ్డొస్తే ముక్కలు చేస్తం

రైతుల్లేకుండా రేవంత్ మూసీ యాత్ర.. నడిచింది 2.2 కిలోమీటర్లే

స్క్రిప్టెడ్ షో అంటూ విమర్శలు.. వృత్తిదారుల వేషంలో కాంగ్రెస్ లీడర్లు

కిరాయికి బోట్లు, తెప్పలు .. సీఎం మాట్లాడగానే తట్టాబుట్టా ఖాళీ

పాదయాత్ర ఓ ఫ్లాప్‌షో.. అదే ఫ్రస్ట్రేషన్‌తో సీఎం ప్రసంగం

- అడ్డుపడిన వారిని జేసీబీలతో తొక్కుకుంటూ పోతా..
- నల్లగొండ పాదయాత్రలో నోరుపారేసుకున్న రేవంత్
- బీఆర్ఎస్ నాయకులపై ముఖ్యమంత్రి శాపనార్థాలు
- రేవంత్‌రెడ్డిని మించి చెలరేగిన మంత్రి కోమటిరెడ్డి
- నల్లగొండలో ఫ్లోరైడ్ భూతాన్ని తరిమిందే కేసీఆర్
- చరిత్రను మరిచి కాంగ్రెస్ నాయకుల చిందులు

హైదరాబాద్/యాదాద్రి భువనగిరి, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్రాన్ని పదేండ్లు పాలించిన కేసీఆర్, మాజీమంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన పుట్టిన రోజునాడే దుర్భాషలాడారు. సమయం దొరికినప్పుడల్లా ప్రతి పక్ష నేతపై నోరు పారేసుకునే సీఎం తన పుట్టిన రోజున కూడా నోరును అదుపులో పెట్టుకోలేకపోయారు. బుల్డోజర్లతో తొక్కిస్తామని, మూసీలో పారేస్తామంటూ ఇష్టం వచ్చినట్టు మాట్లాడడంపై తెలంగాణ సమాజం నివ్వెరపోతున్నది. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలంలో నిర్వహించిన మూసీ పునరుజ్జీవ పాదయాత్ర అనంతరం సీఎం రేవంత్ ప్రసంగిస్తూ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుపై తీవ్ర విమర్శలు చేశారు. మూసీని ప్రక్షాళన చేసి తీరుతానని, మూసీ అభివృద్ధికి ఎవరెవరు అడ్డుపడతారో పేర్లు ఇస్తే నల్లగొండ జిల్లా ప్రజలతో బుల్డోజర్ తొక్కించకపోతే తన పేరు మార్చుకుంటానని శపథం చేశారు. కేటీఆర్, హరీశ్ అడ్డుపడితే మంత్రి కోమటిరెడ్డిని బుల్డోజర్ ఎక్కించి ఎమ్మెల్యే సామేల్‌తో జెండా ఊపిస్తానని హెచ్చరించారు. మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటే ›2వ పేజీలో

'నిర్బంధ' యాత్ర!

- రేవంత్‌యాత్ర కోసం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ నేతల గృహనిర్బంధం
- అదానీ, ట్రిపుల్ ఆర్ బాధితులూ అరెస్టు
- తెల్లవారుజామునే ఠాణాలకు తరలింపు
- యాదగిరిగుట్టలో భక్తులకు సైతం ఆంక్షలు
- నిర్బంధాలతో నిరసనలను ఆపలేరు: కేటీఆర్
- రేవంత్.. నువ్వు కేసీఆర్ కాలిగోటికీ సరిపోవు
- పేదల ఇండ్లు కూల్చి పాదయాత్రలా?: హరీశ్
- సీఎం పుట్టినరోజునే నిర్బంధమా? : వేముల
- బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాసంఘాల నేతలను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ ›2,3

రేవంత్‌కు అందని అధిష్ఠానం ఆశీస్సులు

బర్త్‌డే విషెస్ చెప్పని సోనియా, రాహుల్ సహా కాంగ్రెస్ ఢిల్లీ నేతలు

రాత్రివరకు ఎదురుచూసినా నిరాశే

వ్యక్తిగతంగా చెప్పారని సీఎం కవరింగ్

ఉదయమే మోదీ శుభాకాంక్షలు.. › 2

ముఖ్యమంత్రి రేవంత్ ధన్యవాదాలు

మూసీ యాత్రకు ఉత్తమ్ డుమ్మా

రేవంత్‌తో కలిసి నడవని మంత్రి

యాదగిరిగుట్ట టూర్‌కే పరిమితం

సీఎం పాదయాత్ర లైట్ అంటూ హైదరాబాద్‌కు పయనం › 2

'ఇంటర్' బదిలీల్లో పైరవీలు

చక్రం తిప్పుతున్న సంఘం నేత › 8

రిటెన్షన్ పేరుతో దొడ్డిదారి బదిలీలు

కొత్త రిక్రూట్‌మెంట్‌కు ముందే పాగా

ఇదేనా పారదర్శకత.. లెక్చరర్ల ప్రశ్న

ఇంటింటి సర్వేకు ప్రామాణికతేది?

ప్రజలిచ్చే సమాచారం నిజమో.. కాదో పోల్చి చూసేదెవరు? చూసేది ఎట్ల? › 5

అనేక ఎంబీసీ కులాలకు సర్టిఫికెట్లే లేవు

మాదిగ ఉపకులాలదీ అదే పరిస్థితి..

ఎన్యుమరేటర్లకూ అవగాహన అంతంతే

సమగ్ర సమాచారం సేకరణ సాధ్యమా!

ఇండ్ల గుర్తింపు పూర్తి .. నేటి నుంచిసర్వే

● గట్లుంటది మరి కాంగ్రెస్‌తోటి..!

నాటి బుల్డోజర్ జాడ భీంరావ్‌బాడ!

- పేదల పాలిట పీడకలగా 2008 నాటి ఉదంతం
- కరెంటు తీసేసి.. బస్తీని తరిమిన కాంగ్రెస్ సర్కార్
- బుల్డోజర్లు తోలి భీంరావ్‌బాడ ఇండ్లు నేలమట్టం
- ఇందిరాభవన్ కోసం వంద గుడిసెలు కూల్చివేత
- నేటికీ అక్కడ ఊసేలేని ఇందిరాభవన్ నిర్మాణం
- ఖాళీ ప్రదేశాన్ని పార్కింగ్‌కు వినియోగిస్తున్న జనం
- మూసీ కూల్చివేతల నేపథ్యంలో చర్చనీయాంశం

2008లో కాంగ్రెస్ కార్యాలయం 'ఇందిరాభవన్'ను నిర్మించేందుకు గాంధీ భవన్‌కు పక్కనే ఉన్న భీంరావ్‌బాడ బస్తీలోని పేదల ఇండ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తున్న దృశ్యం

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)/అబిడ్స్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అది 2008 డిసెంబర్ 28. నగరం నడిబొడ్డున గాంధీ భవన్‌కు పక్కనే ఉన్న భీంరావ్ బాడ. కాయకష్టం చేసే నిరుపేద కూలీలు గుడిసెలు, చిన్నపాటి ఇండ్లు నిర్మించుకొని కుటుంబాలతో జీవిస్తున్న 1933 సంవత్సరం నాటి బస్తీ. పొద్దంతా కాయకష్టం చేసినందున అందరూ గాఢనిద్రలో ఉన్నారు. అర్ధరాత్రి ఒక్కసారిగా కరెంటు పోయింది (అధికారులే సరఫరాను నిలిపివేశారు). పోలీసు బలగాలు బస్తీని చుట్టుముట్టడం మొదలుపెట్టాయి. వారి రక్షణలో బుల్డోజర్లు నెమ్మదిగా బస్తీవైపు కదిలాయి. ఈ అలికిడితో బస్తీవాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఇంకేముంది! ఒకవైపు పోలీసులు ఆ నిరుపేదల్ని ఇంట్లో నుంచి బయటికి గుంజిపడేస్తుంటే, మరోవైపు బుల్డోజర్లు ఆ ఇండ్లను నేలమట్టం చేసుకుంటూ పోతున్నాయి. వందలాది మంది పోలీసులను నిలువరించలేక ఆ నిరుపేదలు రోడ్డునపడి రోదించారు. దివంగత పీజేఆర్ కుమారుడు, అప్పటి ఖైరతాబాద్ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి శాయశక్తులా అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అని కూడా చూడకుండా ఈడ్చిపడేశారు. బుల్డోజర్ల కింద నలగకుండా దక్కిన సామాను తీసుకొని ఆ నిరుపేద కుటుంబాల వృద్ధులు, పిల్లలతో రోడ్డునపడ్డారు. చివరకు వారిని కనీసం మంచినీటి వసతి కూడా లేని వాంబే ›6వ పేజీలో

అ'విశ్రాంత' పోరాటం!

8 నెలలుగా అందని రిటైర్మెంట్ బెనిఫిట్స్

- రిటైర్డ్ ఉద్యోగుల ఆశలపై సర్కారు నీళ్లు
- ఆర్థిక ప్రయోజనాలు అందక అష్టకష్టాలు
- ఎప్పుడొస్తాయో చెప్పని అధికారులు
- ఉద్యమం ద్వారానే డిమాండ్ల పరిష్కారం
- ఉద్యోగ సంఘాల నాయకుల సన్నద్ధం

కరీంనగర్, నవంబర్ 8(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : సుదీర్ఘకాలం ఉద్యోగ నిర్వహణ బాధ్యతలు పూర్తి చేసి, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు.. ఇప్పుడు తాము దాచుకున్న సొమ్ముతో పాటు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం కండ్లు కాయలుకాసేలా ఎదురుచూస్తున్నారు. సర్వీస్‌లో దాచుకున్న డబ్బులు.. పదవీ విరమణతో అందే ఆర్థిక ప్రయోజనాలతో ఎన్నెన్నో కలలు కన్న వారి ఆశలు ఆడియాశలు గానే మారుతున్నాయి. బిడ్డ పెళ్లికి, సొంత ఇంటికి, పిల్లల చదువులకు ఢోకాలేదనుకుంటే సమయానికి ప్రభుత్వం నుంచి డబ్బులు రాక.. అప్పులు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొన్నది. చివరకు (గ్రూపు లైఫ్ ఇన్సూరెన్స్ (జీఎల్ఐ) డబ్బులు కూడా అందక అవస్థలు పడుతున్నారు. ఇది వివిధ హోదాల్లో ›8వ పేజీలో

డీఏ, పీఆర్సీలకూ సబ్ కమిటీయే

సులభమైన సమస్యల పరిష్కారానికి సైతం క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

తాజా నిర్ణయంతో గతంలో ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ బుట్టదాఖలైనట్టే

కమిటీల పేరుతో సమస్యల పరిష్కారానికి కాలయాపన ›5

దర్యాప్తు సంస్థలకు ఎనీటైం స్వాగతం

నా అరెస్టు కోసం రేవంత్ ఉవ్విళ్లు

మేఘా కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టి, కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసే దమ్ముందా?

సీఎం స్థానంలో ఉండి గులాంగిరీ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ) : తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని, ఏ దర్యాప్తు సంస్థలు వచ్చినా స్వాగతించి మర్యాద చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. ఫార్ములా ఈ-రేస్ విషయంలో అవినీతి జరిగిందని, కేసులు, అరెస్టుల భయంతో కేటీఆర్ మలేషియాకు చెప్పాపెట్టకుండా పారిపోయాడని సీఎం రేవంత్‌రెడ్డి అనుకూల మీడియా చేసిన దుష్ప్రచారంపై ఆయన శుక్రవారం ఎక్స్ వేదికగా స్పందించారు. 'ముందుగా మీకు (రేవంత్‌రెడ్డి అనుముల) పుట్టిన రోజు శుభాకాంక్షలు.. నేను హైదరాబాద్‌లోనే ఉన్నా.. మీ సంస్థలు ఎప్పుడు వచ్చినా స్వాగతం.. చాయ్, ఉస్మానియా బిస్కెట్లతో మర్యాద చేస్తా.. ఆ సంస్థలు ›5వ పేజీలో

ఖజానాకు కటకట

ఉక్కిరిబిక్కిరి అవుతున్న రేవంత్ సర్కార్

7 నెలల్లో కీలక రంగాల్లో తగ్గిన ఆదాయం

అడ్డగోలు హామీలతో రాష్ట్ర ఖజానా ఖాళీ

నిధులు తేవాలంటూ వివిధ శాఖలపై ఒత్తిడి

అంతా చెడ్డాక మేమేం చేస్తాం: అధికారులు

హైదరాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ఖజానాకు ఆదాయం పడిపోతుండటంతో సర్కారు ఆందోళనలో పడిపోయింది. గత ఏడు నెలల్లో కీలక రంగాల నుంచి అంచనాలకు తగ్గట్టుగా ఆదాయం రాకపోవడం, నిరుడితో పోల్చితే వృద్ధిరేటు సగానికి పడిపోవడంతో తలపట్టుకున్నది. రోజువారీ ఖర్చులకే నిధులు సర్దుబాటు చేయలేక ఆర్థిక శాఖ అధికారులు మల్లగుల్లాలు పడుతుంటే.. ఎన్నికలకు ముందు ఇచ్చిన అడ్డగోలు హామీలు గుదిబండగా మారాయి. ఇప్పటికే అమలవుతున్న ఒకటీ అరా పథకాలకే చెల్లింపులు చేయలేక పోతున్నామని, కొత్తవి అంటే తమవల్ల కాదని చేతులెత్తేశారట. అందుకే ఇందిరమ్మ ఇండ్ల పథకానికి తాత్కాలికంగా బ్రేకులు వేసినట్టు చెప్తున్నారు. వాస్తవానికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని దీపావళి మరుసటి రోజే ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి చెప్పుకొచ్చారు. దీపావళి దాటి 8 రోజులు గడిచినా ఉలుకూపలుకూ లేదు. ఈ నేపథ్యంలో నిధుల సమీకరణకు అధికారులపై ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్నది. 'రెవెన్యూ మొబిలైజేషన్'పై ఈ నెలలో కేవలం 3 రోజుల వ్యవధిలోనే డిప్యూటీ సీఎం, ఆర్థికశాఖ మంత్రి అయిన భట్టి విక్రమార్క రెండు సార్లు సమావేశాలు నిర్వహించడమే ఇందుకు ›8వ పేజీలో

పత్తి కాంటా.. తేమ తంటా!

కొనుగోళ్లకు సీసీఐ నిరాకరణ.. వ్యవసాయశాఖ మంత్రి సూచనలు బేఖాతర్

దిక్కుతోచక ప్రైవేటుకు అమ్ముతున్న రైతులు.. క్వింటాల్‌కు 1000 వరకు నష్టం

ఆదిలాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం ఫలితంగా ఆదిలాబాద్ జిల్లాలో పత్తి రైతులు భారీగా నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. జిల్లాలో ఈ ఏడాది 4 లక్షల ఎకరాల్లో రైతులు పత్తిని సాగు చేశారు. ఎకరానికి సగటు 10 క్వింటాళ్ల పంట దిగుబడి వచ్చింది. అహర్నిశలు కష్టపడి సాగుచేసిన పంటను అమ్ముకుందామని ఎన్నో ఆశలతో మార్కెట్‌కు వచ్చిన రైతులకు నిరాశ ఎదురైంది. పంటలో తేమ ఎక్కువ ఉందనే కారణాన్ని చూపుతూ సీసీఐ పత్తిని కొనకపోవడంతో.. ఇదే అవకాశంగా భావించిన ప్రైవేట్ వ్యాపారులు పంటను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు.

జిల్లాలో 11 కేంద్రాలు

జిల్లాలో 11 కేంద్రాలను ఏర్పాటు చేసి సీసీఐ ద్వారా పంటను కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. నిబంధనల ప్రకారం తేమ శాతం 8 నుంచి 12 వరకు ఉంటేనే కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. పంట ప్రారంభంలో తేమ కొద్దిగా ఎక్కువగా ఉంటుందని తేమతో సంబంధం లేకుండా సీసీఐ పత్తిని కొనాలని రైతులు కోరినా ఫలితం లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది పత్తి మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 7521 ప్రకటించగా వ్యాపారులు 8 శాతం తేమతో రూ.7 వేల వరకు ›6వ పేజీలో

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్‌యార్డులో పత్తిలో తేమ శాతాన్ని పరిక్షిస్తున్న సీసీఐ సిబ్బంది